
చంద్రికా పిక్చర్స్ వారి
శ్రీకృష్ణరాయబారము

తారాగణం

రఘురామయ్య, గుమ్మడి, రాజనాల, కాంతారావు, కె. వి. ఎస్. శర్మ, అద్దంకి, ఏ. వి. సుబ్బారావు, గాడేపల్లి రామయ్య, వల్లం నరసింహారావు, రాజారెడ్డి, వై. వి. రాజు, ఎ. వి. సుబ్బారావు (జూ), ఆర్. వి. కృష్ణారావు, మల్లాది సత్యనారాయణ, కోటేశ్వరరావు, సిద్ధయ్యస్వామి, రాధాకృష్ణయ్య, నెల్లూరు సుబ్బారావు, సీతారామయ్య, మరియు వర్మ.

— గెస్టు ఆర్టిస్టులు —

రామశర్మ, మిక్కిలినేని, సంధ్య, హేమలత, ఋష్యేంద్రమణి, మరియు నర్తకి జెమిని కె. చంద్ర.

నిర్మాత :
వై. వి. రామానుజం

దర్శకత్వం :
ఎస్. జగన్నాధ్ బి. ఎ.

సంయుక్త నిర్మాతలు :
బి. వి. కృష్ణమూర్తి, డాక్టర్ నరసింహాచారి.

టెక్నీషియన్లు

మాటలు, పాటలు	—	మల్లాది రామకృష్ణశాస్త్రి
సంగీతం	—	అశ్వత్థామ
పద్యములకు సంగీతముకూర్పు	—	పి. సూరిబాబు
ఫొటోగ్రఫీ	—	లక్ష్మణ్ గోరె
కళ	—	సి. హెచ్. ఇ. ప్రసాదరావు
ఎడిటింగ్	—	సి. హెచ్. వెంకటేశ్వర్రావు
అసిస్టెంటు	—	బూసా అప్పారావు
నృత్యం	—	వెంపటి
మేకప్	—	హరిబాబు, నాగేశ్వరరావు, భద్రయ్య
దుస్తులు	—	అచ్యుతరావు
సహాయకు	—	సత్యనారాయణ, చెంగయ్య
స్టిల్స్	—	కె. వెంకటేశ్వరరావు
సహాయ దర్శకులు	—	టి. మాధవస్వామి, పి. సి. రెడ్డి, బి. ఎ., డాక్టర్ నరసింహాచారి
ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్	—	టి. మాధవస్వామి, ఎస్. కనకరాజు,
ఆఫీస్-ఇన్-ఛార్జి	—	Y. S. రామమూర్తి
సెట్టింగులు	—	నారాయణస్వామి, రాయణ
రికార్డింగ్	—	ఎస్. రంగస్వామి

ఆర్. సి. ఎ. సౌండ్ సిస్టంమీద తీయబడినది

కథా సంగ్రహము

ధర్మరాజు, కౌరవులతో జూదమాడి, పందెములో ఓడినందువలన, తానూ, సోదరులూ, వనవాసము చేసి, మరల ఉపప్లావ్యము చేరుకొనిన అనంతరము—

మంచితనమున కౌరవులు, రాజ్యమున భాగము పంచి యివ్వరనీ, యుదము చేయక తప్పదనీ తేలిన పిమ్మట—

కృష్ణుని సాయము కమ్మని కోరుటకై అర్జునుడు, ద్వారక చేరుకొనెను: ఆ పనిమీదనే, దుర్యోధనుడునూ అచ్చటకు వచ్చి యుండెను. వాసుదేవుడు అతిచాకచక్యముగా, వ్యవహరించి, కురుపతికి, పదివేల గోపవీరులు సాయమగునట్లు ఒడంబరచి, పంపి, తానురణరంగమున రథసారధి నౌదునని, పారుని కటాక్షించెను.

దాయాదులు తమలోతాము పోరాడుట గిట్టని బలరాముడు, బాధ్యత శ్రీకృష్ణునికే వదలి, తాను తీర్థయాత్రకు పోయెను.

దుర్యోధనుడు, ద్వారకనుండి తన నగరికి పోవుచు, నకుల సహదేవులకు మేనమామ అయిన శల్యుడు, తన గజబలగముతో పాండవ పక్షమున చేరబోవుచున్నాడని, తెలుసుకొని, తంత్రముచేసి, శల్యుడు తనకు సాయమగునట్లు, వాగ్దానము చేయించుకొనెను అది తెలిసి, అతి నేర్పరి అయిన ధర్మరాజు, ఎత్తుకు పై యెత్తువేసి, దుర్యోధనుని యత్నము విఫలము కావించెను.

బలరాముని ఆజ్ఞమేరకు శ్రీకృష్ణుడు ఉపప్లావ్యమునకు బోయి, పాండవులను కవ్వించి, ఉద్రిక్తులను జేసి, యుద్ధమునకు కృతనిశ్చయులగునట్లు జేసెను.

ఐననూ - హస్తినగరిలోగల పెద్దల వైఖరి, తెలుసుకొనుటకు తాను రాయబారిగా, హస్తినగరికి పయనమైపోయి, హుటాహుటి రాజభవనమునకు వెళ్లక, విదురుని ఆశ్రమమున విడిసెను.

ధృతరాష్ట్రుడు సబాంధవముగ కొలువుతీరి యున్నాడనీ తన రాకకు ఎదురు చూచుచున్నాడనీ వర్తమానము రాగా శ్రీకృష్ణుడు, విదురునితో సభకుపోయి, అర్ధరాజ్యము కాకపోయిన, అయిదూళ్లు యిచ్చిన చాలునని ధర్మజుని అభిప్రాయమని, మనవి చేసెను. సంధిపొసగకపోయిన యుదమూ సర్వనాశమూ, తప్పదనియూ సూచించెను. కాని, సుయోధనుడు, పాండవుల రాజ్యార్హతను గుర్తించుటకు సామముగా పాలు పంచియిచ్చుటకూ, నిరాకరించుటయేకాక శ్రీకృష్ణుని బంధించుటకు తలపడెను. శ్రీకృష్ణుడు తన విశ్వరూపముతో వైరులను నిశ్చేష్టితులనుజేసి, భక్తులకు దివ్యదర్శన భాగ్య మనుగ్రహించెను.

రాయబారయత్నము విఫలమైన పిమ్మట - గాంధారి కుంతీదేవి మందిరమునకు పోయి, కర్ణుడే యీకచ్చకు మూలకందమని, వానిని, వానికన్నతల్లినీ నిందించెను. కుంతి, భరించలేక, గాంధారీదేవికి కనువిప్పుగా, కర్ణుడు కేవలము భృత్యుడని, యుద్ధము ఆగిననూ, సాగిననూ, అది సుయోధనుని నిర్వాహకత్వమేననియూ, మందలించెను.

సభానంతరము, దుర్యోధనుడూ, అనుజులూ, శకునీ, యుద్ధోత్సాహములో, నాట్యవినోదముల తేలుచుండిరి.

కృష్ణుడు, కుంతీ భవనమునకుపోయి. కర్ణుని జన్మవృత్తాంతమాతనికి తెలిపి. సుముఖునిగా చేసికొనుట, పాండవులకు క్షేమమనియూ, అది తప్పనిసరి అనియూ చెప్పి ఆమెను ఒప్పించెను.

వాసుదేవుడు, కర్ణుని కలుసుకొని, అతడు కుంతీసుతుడౌట ఎరిగించి. తమ్ములతో జేరమని, హెచ్చరించెను. కాని, కర్ణుని కర్తవ్యపరాఙ్ముఖుని జేయలేకపోయెను.

కర్ణుడు, మరుసటి ఉదయమున నదీతీరమున సూర్యునారాధించుచుండగా, కుంతి చేరబోయెను. ఆమె వేదనను, మనోగత అభిప్రాయమును గ్రహించి, ఆతడు, అర్జునుడొక్కడుతప్ప, తక్కుంగల పాండవులకు, తనవలన ఏ అపాయమూ సంభవించదని, అభయమిచ్చెను.

యుద్ధరంగమునకు సన్నద్ధులై బయల్వెడు నాధులకు ద్రౌపది. విజయారతులెత్తును.

★ పాటలు - పద్యాలు ★

*

పద్యముల కూర్పు "శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులు"

పాటల కూర్పు "శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి"

పద్యం 1 పాడినవారు: ఘంటసాల

మ. అదిగో, ద్వారక! ఆలమందు లవిగో! నందందుఁ గోరాడు, న
య్యదియే కోట, యదేయగడ్త యవె రథ్యల్, వారలే యాదవుల్
యదుసింహుండు వసించు మేడ యదిగో! నాలానదంతావళా
భ్యుదయంబై వరమందు రాంతరతురంగోచ్చండమై పర్వెడున్.

పద్యం 2 పాడినవారు: ఘంటసాల

మ. జలజాతాసన ముఖ్యదైవత శిరస్సంలగ్న కోటీర పం
క్తుల కెవ్వాని పదాబ్జపీఠి కడు నిగ్గుల్ గూర్చుఁ దత్సన్నిధి
స్థలిఁగూర్చుండి భవంబు పావనముగా దైవారఁ గావించి నా
తొలిజన్మమ్మునఁ గూడుపాపముల నాందోళింపగాఁ జేసెదన్.

పద్యం 3 పాడినవారు : రఘురామయ్య

ఉ. ఎక్కడనుండి రాక యిట? కెల్లరునున్ సుఖులే కదా! యశో
భాక్కులు నీదు నన్నలును భవ్యమనస్కులు నీదు తమ్ములున్
జక్కగ నున్నవారె? భుజశాలి వృకోదరుఁ డగ్రజాజ్ఞకున్
దక్కక నిల్చి శాంతుగతిఁ దాను జరించునె తెల్పు మర్జునా?

పద్యం 4 పాడినవారు : రఘురామయ్య

శా. బావా! యెప్పుడు వచ్చితీవు? సుఖులే భ్రాతల్ సుతుల్ చుట్టముల్?
నీవాల్లభ్యము పట్టు కర్ణుఁడును మన్నీలున్ సుఖోపేతులే?
మీవంశోన్నతిఁ గోరుభీష్ముఁడును మీ మేల్గోరుద్రోణాదిభూ
దేవుల్ సేమము మై నెసంగుదురె? నీ తేజంబు హెచ్చించుచున్.

పద్యం 5 పాడినవారు : మాధవపెద్ది సత్యం

ఉ. కౌరవపాండవుల్ పెనఁగుకాలము చేరువ యయ్యె, మాకు న
వ్వారికిఁ గూడ నెక్కుడగు బంధు సముద్రుఁడ వీవు గాన, నీ
చేరిక మాకు నిర్వురకు సేమము గూర్చెడిదౌట, సాయమున్.
గోరఁగ నేగుదెంచితిమి గోపకులైకశిరోవిభూషణా!

పద్యం 6 పాడినవారు : రఘురామయ్య

ఉ. ముందుగ వచ్చితీవు, మునుముందుగ నర్జును నేను జూచితిన్,
బందుగులన్న యంశ మది పాయక నిల్చె సహాయ మిర్వురున్
జెందుట పాడి, మీకు నయి చేసెద సైన్యవిభాగ, మందు మీ
కుం దగుదానిఁ గైకొనుడు, కోరుట బాలుని కొప్పు మున్నుగన్.

పద్యం 7 పాడినవారు : రఘురామయ్య

తే. అన్నియెడలను నాకుఁ దీటైనవారు
గోపకులు పదివేవు రకుండబలులు
గలరు నారాయణాఖ్యఁ జెన్నలరువారు,
వార లొకవైపు నేనొక్కవైపు మఱియు.

పద్యం 8 పాడినవారు : రఘురామయ్య

క. యుద్ధ మొనరింతుర్వార ల । బద్ధమ్మెందులకు? నేను బరమాప్తుఁడనై
యుద్ధమ్ము త్రోవఁ బోవక । బుద్ధికిఁ దోఁచిన సహాయమునుఁ బొనరింతున్.

పద్యం 9 పాడినవారు : మాధవపెద్ది సత్యం

క. ఆయుధము పట్టఁడఁట! యని । సేయండట! "కంచిగరుడ సేవ" యితనిచే
సేయుపకృతి యుద్ధార్థికి । నేయెడ నగు! నిట్టివాని నెవ్వండు గొనున్.

పద్యం 10 పాడినవారు : రఘురామయ్య

ఉ. ఆయుధమున్ ధరింప నని కగ్గముగా నొకపట్ల నూరకే
సాయము సేయువాఁడ, బెలుచ న్ననుఁ బిమ్మట నెగ్గు లాడినన్
దోయిలి యొగ్గుదున్, నిజము, తొల్త వచించితిఁ గోరికొమ్ము నీ
కేయది యిష్టమో, కడమ యీతనిపాలగుఁ బాండునందనా.

పద్యం 11 పాడినవారు : ఘంటసాల

ఉ. నందకుమార! యుద్ధమున నా రథమందు వసింపుమయ్య! మ
ధ్యందిన భానుమండలవిధంబున నీదగు కల్మిఁ జేసి నా

స్యందన మొప్పుఁగాక! రిపుసంతతి తేజము దప్పుఁగాక నీ
వెందును నాయుధమ్ముదరి కేగమి కొప్పదుఁగాక కేశవా!

పద్యం 12 పాడినవారు : మాధవపెద్ది సత్యం

తే. గీ. రథమునందెన్ని చిత్రింపుఁబ్రతిమ లుండ
నందు శివుఁడును విష్ణువు నజుఁడు నెల్ల
దేవతలు నుండవచ్చు, నాకీవిఁ గృష్ణుఁ
డర్జున స్యందన విభూష యగునుగాక!

పద్యం 13 పాడినవారు : రఘురామయ్య

ఉ. "అలము సేయనే" నని యదార్థముఁ బల్కితి జిష్ణు యిట్టి గో
పాలుని నన్నుఁ గోరితివి! ఖండనపండితు లగ్నితేజు లు
త్తాలధనుర్ధరుల్ బహుశతప్రమితుల్ యగుసింహు లందఱిన్
బాలుగఁ గైకొనెన్ గురునృపాలుఁడు బాలుఁడవైతి వక్కటా!

పద్యం 14 పాడినవారు : ఘంటసాల

ఉ. "ఉన్నది పుష్టి మానవుల కో యదుభూషణ! యాలజాతికిన్
దిన్నది పుష్టి" నీ వరుగుదెంచి రథంబున నున్నఁ జాలు నే
నున్నముఁ జేసెదన్ రిపులఁ జూపఱు లద్భుతమంద, సర్వలో
కోన్నత! నాకుఁ బేరొసగు మూరక చూచుచునుండు మచ్యుతా!

పద్యం 15 పాడినవారు : రఘురామయ్య

ఉ. ఊరక చూచుచుండు మను టొప్పితిఁగాని భవద్రథస్థు నన్
బాలిఁగఁ జూచి నీ రిపులు పక్కన నవ్వి యనాదరింతు రా
కూరకులంబు మెచ్చ రిపుసూదనతాభర మూను నీవు నే
సారథినై యిఁకన్ విజయసారథి నామమునన్ జరించెదన్

పద్యం 16 పాడినవారు : ఘంటసాల

ఉ. సారథియంట! వేదముల సారము శౌరి, తదంఘ్రిభక్తి చె
న్నారెడు క్రీడి తా రథికుఁడౌనట! చందము విల్లుఁ దేరునున్
వారువముల్ మొదల్ దివిజవర్గ మొసంగినవంట! యస్త్రవి
స్తారగురుల్ శివాదులఁట, సంగరమం దెవఁడాఁగఁజాలెడిన్

పద్యం 17 పాడినవారు : రఘురామయ్య

ఉ. వచ్చెడివాఁడు గాఁడతఁడు వారికి మీకును గూడఁ దోడు, వి
వ్వచ్చుఁడ, యమ్మహామహుని భావము మున్నె యెఱింగినాఁడ, నా
సచ్చరితుండు మీకుఁ దగ సంధి పొసంగిన సంతసించు, నా
యిచ్ఛయు నట్టిదే! మన నరేంద్రుని యిచ్ఛయుఁ గూడ నిట్టిదే.

పాట 18 నారదుడు. పాడినవారు : పి. బి. శ్రీనివాస్

ఎవరికి వారే వింత – ఈ ద్వారకలో వారి తీరే ఇంతింత
ఎవరికి వారే వింత – ఊరకమంటాడు బలరామదేవుడు
ముందు ఏమౌనో కానడు – అందిన వారిని నందగోపాలుడు
చిందు వేయించమానడు ...ఎవరికి...

తనవాని పార్థుని గెలిపించవలెనని – మీవాడు ఆడే నాటకమన్నా
అన్నా! బలరామన్నా! యిది మీ – తమ్ముడన్నగారి ఆగడమేనన్న ॥ఎవ॥

పద్యం 19 — పాడినవారు : అద్దంకి శ్రీరామమూర్తి

ఉ. ఆలును బిడ్డలేడ్వ నృపులాలములోఁ గడతేఱ కెల్లచు
ట్టాలును రూపుమాయ కకటా! యిల దక్కునె! దక్కనిత్తురే?
చాలును రాజ్యభాగము, పరిజల్ సుఖియించిన నాకుఁ జాలు, నేఁ
జాలక కాదు చూవె! తినజాలను నెత్తురుకూడు మాధవా!

పద్యం 20 — పాడినవారు : రఘురామయ్య

ఉ. మాయదురోదరంబున నమాయికునిన్ నిను గెల్చి కాంతకుం
జేయఁగరానియంతపనిఁ జేసి యరణ్యములోని కంపియున్
హాయిగ నుండనీక ఖలులై పలునెగ్గులు పన్నుచున్న యా
దాయలు చత్తురంచు దయఁ దాల్చెద వెంతటి ధర్మరాజవో?

పద్యం 21 — పాడినవారు : మాధవపెద్ది సత్యం

చ. అనుపమవిక్రమక్రమసహాయుల కంతటి పాండురాజనం
దనులకు నొక్కకూళ భరణం బిడుచాడ్పున నూళులైదు ని
చ్చునఁట! కటా! యటుల్ బ్రదుకఁ జూచుట రాచకొలంబువారికిన్
ఘనతరమె? మంత్రరుద్ధభుజగంబ నిసీ! యిపు డేమిచేయుదున్,

పద్యం 22 — పాడినవారు : రఘురామయ్య

గీ. నిదుర వోచుంటివో! లేక బెదరి పల్కు
చుంటివో? కాక నీవు తొల్లింటి భీమ
సేనుఁడవె కావా! యెన్నఁడీ చెవులు వినని
కనులు చూడని శాంతంబు గానవచ్చె.

పద్యం 23 — పాడినవారు : రఘురామయ్య

చ. "కురుపతి పెందొడల్ విఱుగఁ గొట్టెద ఱొమ్ము పగిల్చి వెచ్చ నె
త్తురు కడుపారఁ గ్రోలి యనిఁ దుర్మద దుష్టుని దుస్ససేను భీ
కర గదచేత" నంచును బ్రగల్భము లాడితివల్ల కొల్వులో
మరల నిదేల యీ పిఱికిమానిసిపల్కులు మృష్టభోజనా!

పద్యం 24 — పాడినవారు : మాధవపెద్ది సత్యం

మ. బకునిం జంపితి, రూపు మాపితి హిడింబాసోదరున్, దుష్టకీ
చకులం దున్మితి మున్న నూర్గుర, జరాసంధున్ దురాసంధు నే
నొకఁడం జంపితి నాకు భీమునకు వేఱొక్కండు తోడేల! యి
న్నక నన్నీగతిఁ బోరికిం బెదరు చున్నాఁడం చనం బాడియే?

పద్యం 25 — పాడినవారు : ఎన్. డి. శర్మ

ఉ. తాతయు రాజయున్ గురులుఁ దక్కినజోదులు చూచుచుండఁగాఁ
బాతకు లీడఁబోక మనభార్యను బట్టిపరాభవింప నా
నాతికి మానరక్షణ మొనర్చినయట్టి మహోపకారి ని
న్నీతఁడు శౌర్యహీనుఁ డని యీరసి మాడిన లోపమున్న దే.

పద్యం 26 పాడినవారు : అద్దంకి శ్రీరామమూర్తి

ఉ. జూదరియై కళత్రమును శోకము పాలొనరించి తల్లి దా
యాదులయింట నుండఁగ మహాటవి పాలయి తమ్ముగుఱ్ఱలం
గాదిలి పెండ్లమున్ వెతలఁ గ్రాఁచిన యాబరి యుండ మాని యిం
దేఁటియు లేని భీముపయి కేగద వేల గదా ప్రహారమా।

పద్యం 27 పాడినవారు : రఘురామయ్య

ఉ. భీకరమై యగాధమయి భీష్మగురుప్రముఖోపలాకులం
బౌ కురురాట్చమూజలధి కడ్డముగాఁ జనఁగా భవచ్చమూ
నౌకను ద్రిప్పఁగాఁదగిన నావికుఁ డెవ్వఁడు! నీవు లేక యీ
శోకము తీఱునే ద్రుపదసూతికి నిక్కము వాయునందనా!

పద్యం 28 పాడినవారు : పి. లీలా

చ. వరమున బుట్టితిన్ భరతవంశము జొచ్చితి నందు పాండుభూ
వరునకు గోడలైతి జనవంద్యులఁబొందితి నీతి విక్రమ
స్థిరులగు పుత్రులం బడసితిన్ సహజన్ముల ప్రాపుగాంచితిన్
సరసిజనాభ! యిన్నిట బ్రశస్తికి నెక్కినదాన నెంతయున్.

పద్యం 29 పాడినవారు : పి. లీలా

ఉ. నీవు సుభద్రకంటె గడు నెయ్యము గారవముం దలిర్ప సం
భావన సేయుచుండుటను పంకజనాభ! యొకండు రాజసూ
యావభృథంబునందు శుచియై పెనుపొందిన వేణివట్టి యీ
యేపురుజూడగా సభకు నీడ్చె గులాంగన నిట్లొనర్తురే.

పద్యం 30 పాడినవారు : పి. లీలా

క. ఇది దుస్ససేను ప్రేళ్లం । దవిలి సగము ద్రెవ్విపోయి దక్కినయవి కౌ
రవులకడ దీరమాటల । యవసరమున దలపవలయు నచ్యుతపినిన్.

పద్యం 31 పాడినవారు : ఎన్. డి. శర్మ

మ. దొర యొక్కండన నేటిమాట? బలవంతుం డెవ్వడోఁ వాని దీ
ధర, పోరన్ జయమో పరాజయమొ రాదా? గెల్చి రాజన్యులం
దఱు మెచ్చన్ ధరయేలుకొందమటు కాదా? చచ్చి స్వర్గంబునం
దిరుగన్ వచ్చును మంచిక్షత్రియుల కింతే యొండు లే దెచ్చటన్.

పద్యం 32 పాడినవారు : మాధవపెద్ది సత్యం

ఉ. ఆలములోన నీసుతుల నందఱి నొక్క గదాభుజంగికిం
బాలొనరించి వచ్చిన నృపాలుఱు చూడఁగ నిచ్చువాఁడ నే
నూఱులు తిండికిం బ్రతికియుండిన మీకును 'దాసి' యంచుఁ బాం
చాలిని నవ్వినట్టి దొరసానికి భానుమతీవధూటికిన్.

పద్యం 33 పాడినవారు : రఘురామయ్య

ఉ. నాల్గువయోధులో యనగ నాలుగుదిక్కరులో యనంగ నీ
నల్గురుతమ్ములుం బ్రమధనాథసమానులు, యుద్ధరంగమం
దల్గిన నెవ్వఁ డోపఁగలఁడయ్య! భవత్పరిభావవహ్నికిం
గల్గిన వృద్ధి యింక రిపుకాంతల బాష్పము లార్పఁ జూడుమా.

పద్యం 41 — పాడినవారు : ఘంటసాల

కదనము సేయవచ్చి రని కంది ముకుందునిమాటచొప్పునం
బెదరి సుయోధనుండు తనబీరము నీరముపాలుచేసినం
బెదరగ సూతనందనుడు వేరులు గాడు చతుస్సముద్రముల్
చదరముగల్గు నీపుడమి శాత్రవశూన్యముఁ జేయకుండగన్.

పద్యం 42 — పాడినవారు : సూరిబాబు

విలయాంభోదాంబుధారావిసరమువలె నుర్వీవియన్మధ్యభాగం
బులు నిండన్ వేలుబాణంబులను వదలు విల్కాని గాండీవి "కర్ణా!
నిలుశౌరీ! పాఱుబోతా! నిలునిలు" మనుచున్నన్ను వెన్నాడజూడ
న్గలకాలం బేగుదెంచెం గరువము వల దుగ్రంపుయుద్ధంబునందున్.

పద్యం 43 — పాడినవారు : పిఠాపురం నాగేశ్వరరావు

శా. "ఐదూళ్ళిచ్చినఁ జాలు మా" కనిరఁట న్యాయంబుగా నేల దా
యాదద్వేషము ? పోటిసంగరము సేయంజాలుదే ? నీకుఁ "గ
ర్ణాదుల్ గల్గ భయం బికేల" యనుధైర్యం బుండెగాబోలు నేఁ
డేదీ. తెల్పుము కవ్వడిం దొడరువా రెవ్వారొ ? నాముందఱన్.

పద్యం 44 — పాడినవారు : మాధవపెద్ది సత్యం

క. ఐదూళ్లిచ్చినఁ జాలును। లేదే వని సేత నిజము లెం డనుచున్ దా
యాదులు కబు రంపిన నే। నీదలచుట వారికోడుటే ! యగుగాదే ?

పద్యం 45 — పాడినవారు : మాధవపెద్ది సత్యం

చ. సమరము చేయరే బలము చాలిన! నల్వురు జూచుచుండ, బెం
డ్లము పెఱవారిచే గటకటం బడ జూచుచు నూఱకుందురే ?
మమతయు గొంకు మాన మవమానము సిగ్గును లేనివారి నె
య్యము తగునయ్య ! భూమిపతులందఱు నవ్వరటయ్య ! చేసినన్.

పద్యం 46 — పాడినవారు : మాధవపెద్ది సత్యం

శా. రాధేయుండును నేను దమ్ములును సంగ్రామంబులో నిల్వ నా
కాధీశుం దరుదెంచుగా కెదుర శక్యంబే ? వృథాభ్రాంతి గా
నీ, ధర్మం బని కాన కేగుదుర పంద్రెండేండ్లు తేజోబల
ప్రాధాన్యంబు గలట్టి రాచకొడుకుల్ పౌరవ్యవంశాగ్రణీ ?

పద్యం 47 — పాడినవారు : మాధవపెద్ది సత్యం

క. తమ్ముని తనయులకుం బా
లిమ్మనెద వయో ! యమానిలేంద్రాశ్వినులో
తమ్ములు ! పాండునృపాలుఁడో
తమ్ముఁడు వివరింపు మయ్య తండ్రీ ! నీకున్.

పద్యం 48 — పాడినవారు : పిఠాపురం నాగేశ్వరరావు

సీ. కలసి నీరక్షీరముల భాతిఁ దనరారఁ దగు బిడ్డలకు బగ ల్దాపి తీవు
ధర్మరాజును మాయదారివై రావించి వంచించి జూదమాడించి తీవు

ద్రుపదమహారాజు దుహితను రచ్చ కీడ్పించి పుట్టంబు లొల్వించి తీవు
కూడుగుడ్డకు దూరగులఁజేసి పాండవ వీరుల నడవి కన్పించి తీవు

సీ. సంధి పొసగింపవచ్చిన శౌరితోడ నడ్డదిడ్డంబు లాడించి యంపుచుంటి
విచ్చవచ్చినరీతిఁ జేయింపుమార! భరతవంశంబు బ్రతుకు నీపాలఁబడియె.

పద్యం 49 పాడినవారు : మాధవపెద్ది సత్యం

గీ. అంబికావంశశాఖకీ వగు దొకండు నిట్టకడదాక గాంధారి కడుపుమండు
నవని యంతయు నైవసంబగును బాండురాజసుతులకు నీమనోరథమునిండు.

పద్యం 50 పాడినవారు : ఘంటసాల

ఉ. అర్ణవసప్తకం బొకటియైధర గ్రుంగిన మిన్ను వంగినన్
స్వర్ణగిరీంద్రముం బగులువాఱిన లోకము తెల్లవాఱినం
బూర్ణదయాసహాయుడయి పోరికివచ్చి పురారి యల్గినం
గర్ణుని మేన బ్రాణములు గల్గిన పార్థుల చావు తప్పునే.

పద్యం 51 పాడినవారు : పి. బి. శ్రీనివాస్

వాసవితోడఁ బోరగలవాడని కర్ణునియందు నీవు పే
రాస గలట్టివాడవుకదా! యిపు డిర్వురఁ బోరఁ జేసి యం
దోసరినట్టివానిఁ దెగ యోడినటుల్మన మెంచుకొంటిమే
నీ సమరంబు మాను, జగమెల్లరకుం గడుసంతసం బగున్.

పద్యం 52 పాడినవారు : మాధవపెద్ది సత్యం

ఉ. చచ్చినక్రీడి చచ్చినను జావనివల్వురు "మాకు నాలుగూ
ళ్ళిచ్చినఁ జాలు" నం చడుగరే? యపు డందఱు మీరు చెప్పరే?
యిచ్చకమేల యాడెదపుడెల్లరుఁ జూడగ జూదమందు గో
ల్పొచ్చిన భాగము న్మరల లోగొనఁ జూడరె నేడు వీరలై?

పద్యం 53 పాడినవారు : మాధవపెద్ది సత్యం

గీ. అయిదుగురు మాకు శత్రువు లంతె కాక
క్రీడియొక్కడె యొనర్చిన కీడు గలదె?
బ్రతికియుండిన వేగురు బ్రతుకవలయు
జచ్చితేనియు నేవురు జావవలయు.

పద్యం 54 పాడినవారు : మాధవపెద్ది సత్యం

ఉ. పాండవపక్షపాతము భవన్మతము న్మలినించె గాక యా
ఖండలనందనుండు తమకంటె బరాక్రమశాలియే, యద
ట్లుండగ నెన్నడో యయిన యుద్ధముమాట దలంతురయ్య? కా
నిండు మహాత్మ, మీకు కృప యీగతివచ్చిన నేమి చేయగన్.

పద్యం 55 పాడినవారు : మాధవపెద్ది సత్యం

క. చచ్చెదవో! రిపువీరుల
ద్రచ్చెదవో! యెవ్వ డెఱుగు? రాఁ దలఁచినచో
వచ్చి యని సేసి ధైర్యం
బెచ్చించుమఁ బగఱ నొంచు మిదె ప్రార్థింతున్

పద్యం 56 పాడినవారు : ఘంటసాల

మ. "అనికిం దోడ్పడు" మంచుఁ బాలునొకనిం బ్రార్థింపఁగావచ్చునే?
కనకక్ష్మాధరధీర! రానినువు సంగ్రామాంగణంబందు, నీ
తనుగుఁ గర్ణుడు చచ్చునే! యిటుల దైన్యం బంద నీకేల? యా
వెనుకన్ సైన్యము నెంచెదో, రిపులతో బెం పేది సంధింతువో?

పద్యం 57 పాడినవారు : సూరిబాబు

మ. అనికిం దోడగుమంచు గోరదగదే యాచార్యు, డీనూతనం
దనుడా నీకు నియామకుండు? ధరణీనాథుండ వాచార్యపా
దనమస్కారముగూడ గూడ దనుచుం దా నీకు బోధించి మా
న్యన మానం బగువాడవే ఖలమతీ! విశ్వాసహీనాత్మకా!

పద్యం 58 పాడినవారు : మాధవపెద్ది సత్యం

ఉ. బంధువులైనవారుఁ జిరవచ్చినవారును "పొందు సేయుఁడీ!
సంధి యొనర్పుఁడీ" యనుచు జంకి వచించుచునుండఁగా దయా
బంధురుడై మదీయమగు పద్ధతికిం దలచూపెగాన నా
బంధువు కర్ణుడే యతనిపాటియె తక్కిన వేవురేనియున్.

పద్యం 59 పాడినవారు : రఘురామయ్య

శా. సేవాధర్మము సూతధర్మమును రాశీభూతమై యొప్ప వా
చావాత్సల్యముఁ జూపెఁ గర్ణుఁ డిటు మాత్సర్యంబు మీకేల? రా
జేవేళ న్నిమ్ము గోరునో! యనికి నాడే పొందు పోరాడ, లే
దా! వర్జింపుడు కర్ణు చావుబతుకో యత్యంతమో యుద్ధమున్.

పద్యం 60 పాడినవారు : ఘంటసాల

శా. బాలుం జాలను జేరు మాడ ధనురాచార్యాంక మాలంబులో
నేలోపంబు ఘటించినం జెడు గదా! యీ పెద్దపేరంచు ని
ట్లాలోచించె నెపంబు సంగరపరిత్యాగంబు గావింప, జం
కేలా! పోరికి వీరు తోడుపడువారే యంచు నాశించితే?

పద్యం 61 పాడినవారు : సూరిబాబు

శా. మీ రంజోకము పొల్లుమాట, అనికి న్నీరాజు రండంచు మ
మ్మారాధించిననాడె వచ్చెదము లేరా! తండ్రి! రావయ్య, మా
మా! రా పోదము, పోరికై యొకరి నీక్ష్మాపాలు డాసించెనో
వారే గెల్తురు వారి వారల జలావష్టంభము ల్చూచెదన్.

పాట 69 నర్తకి పాడినవారు : సుశీల

జగమేలు వీరాధి వీరా! మా రాజరాజ - జగమేలు వీరాధి వీరా!
సోగకనుబొమలు ధనువులు చేసి కందమ్మి చూపులు అమ్ములు చేసి
చిరునవ్వుల మోహనజాలములో విజయరమామణి నేలె గంభీర ॥జగ॥
గురిమారని మారుని దొమ్ములు నీతమ్ములు
అనితీరని వీరుల తానమ్ములు నీపల్కులు
నీతి నియమం పరువం గరువం - కురువీరా! కరి నగరి వారి సొమ్ములు ॥జగ॥

పద్యం 70 పాడినవారు : రఘురామయ్య

తే. గీ. కన్నెప్రాయంబునందు భాస్కరుని కరుణఁ
బది నెలలు మోసి నినుఁ గన్నపడతి కుంతి
చేరగా దీసి నిన్ను పెంచినది రాధ
నీవు రాధేయుడవు గావు నిశ్చయముగ.

పద్యం 71 పాడినవారు : రఘురామయ్య

ఉ. అంచితులైనబంధువుల యందఱిముందఱఁ జెప్పి నిన్ను మె
చ్చించెదఁ గుంతిచేత రవిచేత నిజం బిది నీకు సాక్ష్య మి
ప్పించెద, పాండవప్రముఖవీరులు గొల్వగ నెల్లభూమి యే
లించెద నచ్చకీర్తివిమలీకృతసర్వదిగంతరంబుగన్

పద్యం 72 పాడినవారు : రఘురామయ్య

మ. వ్యజనంబున్ ధరియించు ధర్మజుఁడు, దీవ్యచ్ఛత్రముం బట్టువా
యుజుఁ డశ్వంబులఁ దోలు ఫాల్గుణుఁ, డభిమన్యుం డంకమందుండ, భూ
ప్రజ లెల్లన్ జయ పెట్ట నీవు జగతిన్ బట్టాభిషేకంబు, భా
నుజ! మాద్రేయులు ద్రౌపదేయులును నేనున్ యాదవుల్వెంటరాన్.

పద్యం 73 పాడినవారు : రఘురామయ్య

ఉ. ఏసతి వహ్నిలోన జనియించెను జన్మ మొసంగు వేళ, ము
న్నే సతి పెండ్లియాడు నృపులెల్లఁ బరాజితులైరి క్రీడిచే,
నేసతిమీఱి మోహమున నింతలు చేసిరి రాజు నీవు, ని
న్నా సతి పెండ్లియాడఁ గల దాఱవభర్తగ సూర్యనందనా.

పద్యం 74 పాడినవారు : ఘంటసాల

ఉ. సూతుని చేతికిం దొరకి, సూతకళత్రము పాలు ద్రావి, యా
సూతుని యన్నముం గుడిచి, సూతకులాంగనయందు నందన
ప్రాతము గాంచి నేటి కొకరాజకుమారుఁడ నంచు దెల్ప నా
చేతము సమ్మతించునె? యిసీ! యెవరేగతి సిగ్గుమాలినన్.

పద్యం 75 పాడినవారు : ఘంటసాల

ఉ. కామము చేతగాని, భయకంపిత చిత్తము చేతగాని, యీ
భూమి సమస్తమేలుకొను పూనిక చేతను గాని నేను నా

సేనాముఖంబుల చుట్టుముట్టి స్నేహితుల న్విడనాడి చేరు మ
త్స్వామి కురుాధిపు న్విడిచి శత్రులకేల శప్పిన చిత్తశ జనుల్ ?

పద్యం 76 పాడినవారు : ఘంటసాల

మా. వాశిస్తంబున వాయులంబు మఱియున్ వా ంపు ఠంపు గోవమ్ము రయ
భూనాధుండు దిటంబుగా రిపులతో, దోసాలు మాపించె, నా
భూనాధు న్విడనాడగా దగునె ? కటా మాటా చా నుంటి మే
నానం కెప్పిన నింతవారలైతున కేలా యుట్టివా శచ్యుతా ?

పద్యం 77 పాడినవారు : ఘంటసాల

గీ. "అర్జునుండేడి ? కర్ణుని గనుచు జంకి
పశ్చిమ నీవున్నగద" యటంచు బ్రతికి నిన్న
పన్న "సూతసుతుండు పాండవుడ" టంచు
గోయు "కేగ" నటంచు మారుమాట కృప.

పద్యం 78 పాడినవారు : ఘంటసాల

ఉ. నాదుహితంబు గోరితివి జనార్దన తెల్పితి వింతవట్టు నా
రాధ్యతిపై ననుంగనుట యాత్మబ్రవేమ ధవరాజ్యకి రాజ్యకం
పాదన మే నొసర్చినను కార్య మ్మేర రాధ్యతిరాష్ట్రిగాంతియు
కాదగు గాని రేమ వనట కల్గ, ధటుండటు కేలి కయ్యాడిన ?

పద్యం 79 పాడినవారు :

గీ. పృధివికి వినాశనము సమీపించెబోలుం-
గానిచో నాయకుల్ మదిగాన చేర
నంతటికి కృష్ణుడే కర్తుడు ?
అది వినాశ, కాలమున కెడ్డమంచి గాగ గానిపించు

పద్యం 80 పాడినవారు : ఘంటసాల

గీ. నిత్యసత్యవ్రతుం డనబోగడు ధర్మ
తనయుం డే నేం నేలకు దగినవాడు
కురుపతిని గెల్తురే పెటుంగుదును నిక్క
శముగ నీదయచేత నే పాండుసుతులు

పద్యం 81 పాడినవారు : రఘురామయ్య

క. ఈ వేకారణ మింతకు
జావవు నీవొకడవే విశాలంబతు లెల్లన్
నీవలన మరిందుమురు,
నీవాధర్మమున కేమి ? చెడుటకు మెల్లన్.

పద్యం 82 — పాడినవారు : ఘంటసాల

చ. ఇపుడు శిలస్థమైన ద్రుపదేంద్ర మహాప్రియయంబుపట్ల భూ
మిపతియొఁ దమ్ముతో న్నరుని మిగుల్ని వల్యరు మీకు కౌరవుల్
కపటము లేకొకింత యుటుఁ, గౌరవనాశనమాదవల్ నిజం
బపరిమితంబు గాఁ గవగ నయ్యెడు వారును నేమి సేయుదున్.

పద్యం 83 — పాడినవారు : ఘంటసాల

మ. అరయన్ శేరివిరాడ నాడు విను కృష్ణా! యుద్ధ సజ్జం బోనె
జరుగన్, నాఁటి వరాగ నుత్తునకు, సృక్కి వత్తి గాండీవ, ము
క్కు మురారి స్వ్యమదంబ యోగ్యమగుదక్యం గల్గ సర్వంబు నీ
గ్నర నీవే ఘటియింప శౌర్యమున నధర్మ్యాండమున్ గావునన్.

పాట 84 — ద్రౌపది. — పాడినది : పి. లీల

వనచారిణులము పావనము చేసినస్వామి - స్థిరయుధిష్ఠిర కీర్తి చేకొన్నవీర !
రుద్రరూపమ్మునో భద్రతేజమ్ముతో - పగవారి గుండెలో సంగ్రామభీమ !
మాటకొల్చి మాటనిల్చి దివ్యాస్త్రములే నార్చు, కనుకంజ లేని నాగకన్యరూప
యులువానీ వెలయింప యుల్లాలి శశకర్స్త, అవిఘాతరతిశ్రీ మైనరణ నైర్గ్యలార!
ఘనులారా! అభిమానధనులార మీరు, నాగమణి నాటుక్కు ఆంకిష్ట జేతు.

విని ధన్యులమై నాము, నాటకమే నడిచె, నోరాలు జేరెను, విజయమ్మై నాడిదే

విజయోస్తు ! విజయోస్తు !! దిగ్విజయోస్తు !!!

స్టూడియో : మెజస్టిక్, మద్రాసు-26.

లేబరేటరీ, ప్రాసెసింగ్ :

విజయాలేబరేటరీ, మద్రాసు-26, యస్. రంగనాథన్

పూర్ణ రిలీజ్

గ్రామఫోను రికార్డులు : హెచ్. ఎం. వి.

శాంతి ప్రెస్, విజయవాడ-2